**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.13-05-2020న బుధవారం ఉదయం గం.11-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/3- ది.18-04-2020న గల శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ సూపర్ వైజర్, కోడ్ నెం.0384 గారి అర్జీని చదవడమైనది.

శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ సూపర్ వైజర్ తమ అర్జీ నందు తాను కొంత కాలముగా హైపర్ టెన్షన్ మరియు మధుమేహంతో బాధపడుచున్నాననియూ కావున ది.31-07-2020 సాయంత్రం విధుల నుండి స్వచ్ఛంద పదవీ విరమణ యిప్పించవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ యస్.వి.సుబ్బారావు, విజయవాడ నగరపాలక సంస్థ యందు ది.15-07-1981న హెల్త్ అసిస్టెంట్ గా జాయిన్ అయినారు. అతను 38 సంవత్సరముల 10 నెలల సర్వీసు పూర్తి చేసియున్నారు. కాగా వారు పుట్టిన తేది.25-05-1962 ప్రకారము అతని ఒరిజినల్ రిటైర్ మెంటు తేది.31-05-2022. ఆంధ్ర ప్రదేశ్ పెన్షన్ రూల్స్ 1988 లోని రూల్ 43(1) ప్రకారం ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా 20 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసిన పిమ్మట స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హుడు. శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ సూపర్ వైజర్, విజయవాడ నగర పాలక సంస్థ యందు 38 సంవత్సరముల 10 నెలల సర్వీసు పూర్తి చేసి యున్నారు. వీరికి చార్జెస్ ఏమియు పెండింగ్ లో లేవు.

కావున శ్రీ యస్.వి.సుబ్బారావు, శానిటరీ సూపర్ వైజర్ గారిని ది.31-07-2020 సాయంత్రం నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు గాను కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్ 2-108724/2020)

2/4- విజయవాడ నగరము నందలి కాలువ ఒడ్డున నివశించు వారిని మరియు రోడ్డును వెడల్పు చేసినప్పుడు గృహములను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయముగా జక్కంపూడి కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థ ఇళ్ళను నిర్మాణము చేసి సదరు నిర్వాసితులకు ఇళ్ళను కేటాయింపు చేసినది.

సదరు జక్కంపూడి కాలనీ నిర్వాసితులకు నిర్మించి కేటాయింపు చేసిన ఇళ్ళు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోనికి రాదు. సదరు ప్రాంతము జక్కంపూడి గ్రామ పంచాయతి పరిధిలో ఉన్నది. కావున అక్కడ పారిశుద్ధ్య పనివారల పోస్టులు లేనందున అక్కడ కేటాయింపు చేసిన 8,000 గృహములలో సుమారుగా 40,000 మంది జనాభా నివశించుచున్నందున సదరు గ్రామవాసులు నివశించు ప్రదేశములో రోడ్డు ఊడ్చుట, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించుట మొదలగు కార్యక్రమములను నిర్వహించుటకు పారిశుద్ధ్య కార్మికులు అవసరమైనందున అక్కడ ఉన్న జనాభా ప్రాతిపదికన మరియు రోడ్ల విస్తీర్ణమునకు అనుగుణముగా 40 మంది పారిశుద్ధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రి అవసరమై ఉన్నారు.

కావున, కౌన్సిలు వారి తీర్మానము నెం.77, ది.22-06-2019 ప్రకారం ఆగస్టు-2019 నుండి జులై-2020 వరకు అనగా ఒక సంవత్సర కాలం పాటు జక్కంపూడి ఏరియాకు శానిటేషన్ వర్కర్లను సప్లయ్ చేయుటకు ఇ- ప్రొక్యూర్ మెంటు ప్రక్రియ ద్వారా టెండర్లు పిలువగా శ్రీమతి వి.చంద్రమ్మ గారు కాంట్రాక్టు పొందియున్నారు. ఆ ప్రకారము లెటరు ఆఫ్ యాక్సెప్టెన్స్ (L.O.A.) జారీ చేసి అగ్రిమెంటు కూడా తీసుకొనడమైనది.

కాగా సదరు అగ్రిమెంటు కండిషన్స్ ప్రకారం ప్రతినెల ఒకటివ తేదిన కాంట్రాక్టరు ముందు నెల వేతనములు ఆయా వర్కర్లు బ్యాంకు ఎకౌంటులకు జమ చేసి సంబంధిత బ్యాంకు స్టేట్ మెంట్స్ ను ఆఫీసు నకు సమర్పించవలసి యున్నది.

కానీ, వి.చంద్రమ్మ కాంట్రాక్టరు గారు అగ్రిమెంటు కండిషన్స్ ప్రకారం ఆయా వర్కర్లకు వేతనములు చెల్లించకుండుటయేగాక సదరు కాంట్రాక్టరు గారికి నగరపాలక సంస్థ వారు వివిధ బిల్లులకు సంబంధించి ఇవ్వలసిన పైకం ఇవ్వనందున తాను మొదటి తేదీన వేతనములు ముందస్తుగా చెల్లించలేననియు నగరపాలక సంస్థ వారు వర్కర్లకు చెల్లించవలసిన వేతనములు ముందుగా తనకు చెల్లించినచో వర్కర్లకు పేమెంటు చేయగలనని తెలిపియున్నారు.

తదుపరి వి.చంద్రమ్మ, కాంట్రాక్టరు గారు ఆయా వర్కర్లకు వేతనములు చెల్లించుటలో జాప్యం జరిగించుట వలన వర్కర్లు ఆందోళన చేసియున్నారు. ఇంకనూ వేతనములు చెల్లింపులో కొందరికి ఎక్కువ మరియు మరి కొందరికి తక్కువ చెల్లించుట వలన శ్రీమతి వి.చంద్రమ్మ గారి కాంట్రాక్టును జనవరి-2020 నుండి రద్దు పరిచి క్రొత్తగా ఇ - ప్రోక్యూర్ మెంటు ద్వారా టెండర్లు పిలుచుటకు నిర్ణయించడమైనది.

కావున, సదరు పారిశుధ్య పని నిమిత్తము ఒక సంవత్సర కాలమునకు గాను 40 మంది పారిశుధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రిని కలుపుకొని మొత్తము 41 మందికి ప్రస్తుతము DWCUA/CMEY వర్కర్లకు చెల్లించుచున్న విధముగా అనగా ఒక నెలకు ఒక వర్కరునకు రూ.12,000/- మరియు ESI @ 3.25 % మరియు EPF 13% చొప్పున మరియు కాంట్రాక్టరు కమిషన్ 5% ప్రొవిజన్ చూపగా ఒక నెలకు అయ్యే వ్యయము రూ.5,96,583/- కాగా ఒక సంవత్సర కాలమునకు రూ.71,59,000/- లు అంచనా వేయడమైనది.

కావున, సదరు జక్కంపూడి కాలనీ నందు 41 మంది పనివారలను ఒక సంవత్సరము పాటు అనగా టెండర్ల ప్రక్రియ పూర్తయి L.O.A. జారీ చేసినప్పటి నుండి ఒక సంవత్సర కాలమునకు తీసుకొనుటకు గాను సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుటకు మరియు 41 మందిని e-procurement పద్ధతి పై టెండర్లను పిలుచుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-108391/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

| | |
|---|---|
| నుండి: | **టు**: |
| శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ., | మహారాజశ్రీ ప్రత్యేక అధికారి, |
| సెక్రటరీ. | నగరపాలక సంస్థ, విజయవాడ |
| విజయవాడ నగరపాలక సంస్థ, | మరియు జిల్లా కలెక్టర్, |
| విజయవాడ. | కృష్ణా. |

తేది.13-05-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.13-05-2020 బుధవారం ఉదయం గం.11.30 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.

నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.13-05-2020 బుధవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/3 | ఆమోదించడమైనది. |
| 2/4 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.